విద్యార్థులకు ఆకలేస్తోంది..

- ఇంటర్‌లో కలగానే మధ్యాహ్న భోజన పథకం
- వస్తులుంటున్న దూరప్రాంతాల విద్యార్థులు
- మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టాలని వేడుకోలు



బోథ్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల

బోథ్: ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని ద్రాక్షగానే మిగిలింది. మధ్యాహ్న భోజన నిర్వహణపై ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదు. పాఠశాలలో మాదిరిగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభిస్తామని ప్రభుత్వం చేసిన ప్రకటనలు హామీలకే పరిమితమయ్యాయి. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైనా.. ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ఇంకా ప్రారంభించకపోవడంతో దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు. గత విద్యా సంవత్సరంలోనే ప్రారంభించాలని ప్రభుత్వం భావించినా.. అమలు చేయలేదు. కొందరు విద్యార్థులు ఇళ్లలో నుంచి టిఫిన్లు తీసుకువస్తుండగా.. మరికొందరు విద్యార్థులు బేకరీల్లో అల్పాహారం చేస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెప్పడంతో చాలా మంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరారు. తీరా మధ్యాహ్న భోజనం ఊసే లేకపోవడంతో విద్యార్థులు మధ్యాహ్నం తరువాత క్లాసులకు వెళ్లక ఇంటికి వెళ్లిపోతున్నారు.

నియోజకవర్గంలో ఇలా..

బోథ్ నియోజకవర్గంలో మొత్తం 9 మండలాల్లో 7 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలల్లో మొత్తం రెండు వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఆయా మండల కేంద్రాల చుట్టూ పక్కల గ్రామాల నుంచి ఉదయం 9 గంటలకే కళాశాలలకు చేరుకుంటారు. దీంతో ఇళ్లలో టిఫిన్ బాక్సులు సిద్ధం కాకపోవడంతో కళాశాలలకు తెచ్చుకోలేకపోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు.

మధ్యాహ్న భోజనం పెట్టాలి



నేను ప్రతిరోజు నేరడిగొండ నుంచి వస్తాను. మధ్యాహ్నం ఆకలిగా ఉంటుంది. ప్రభుత్వం వెంటనే జూనియర్ కళాశాలల్లో మధాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలి. విద్యార్థులు చాలా మంది టిఫిన్ బాక్సులను కళాశాలకు తీసుకురావడం లేదు.

– శిఫా రూహి, బైపీసీ, మొదటి సంవత్సరం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బోథ్

ఆశతో ఎదురుచూస్తున్నాం



ప్రభుత్వ కళాశాలల్లో చేరితే అనేక సంక్షేమ పథకాలు వర్తిస్తాయని అనుకున్నాను. ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందజేశారు. కానీ మధ్యాహ్న భోజనం అమలు చేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలి.

– జి. ప్రవళిక, బైపీసీ, మొదటి సంవత్సరం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బోథ్

9గంటలకే కళాశాలకు వస్తాను



బోథ్ మండలం కౌఠ(బి) నుంచి ఉదయం 9 గంటలకు కళాశాలకు వస్తాను. ఉదయం టిఫిన్ తీసుకురావడానికి సమయం సరిపోదు. ప్రభుత్వం వెంటనే జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయాలి. చాలా మంది టిఫిన్ తెచ్చుకోవడం లేదు.

– జి. అరవింద్, ఎంపీసీ, రెండో సంవత్సరం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బోథ్

బీజేపీ, కాంగ్రెస్‌లకు కాలం చెల్లింది

- ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న

కైలాస్‌నగర్: బీజేపీ, కాంగ్రెస్‌కు పార్టీలకు కాలం చెల్లిందని ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం బీజేపీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి సంతోష్, కాంగ్రెస్ సీనియర్ నాయకురాళ్లు భగత్ సంగీత, వందన, బీజేపీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు అశాంత్, మార్కెట్ డైరెక్టర్లు గేడం రాము, లీలావతి, సర్దార్, భాగ్యలక్ష్మి, రాజేందర్, మోహన్, రేవంత్, వామన్ రావులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో ప్రతిపక్ష క్యాడర్ ఖాళీ అవుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, వైస్ చైర్మన్ జహీర్ రంజాని, పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, దుర్గం శేఖర్, శివకుమార్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆదరణను చూసి ఓర్వలేకే విమర్శలు

బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని, ఆ ఆదరణను చూసి ఓర్వలేకనే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని రణదివేనగర్, గాంధీనగర్, భాగ్యనగర్, క్రాంతినగర్, తిలక్‌నగర్ కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేశారు. గత ప్రభుత్వాలు అమలు చేయని అనేక సంక్షేమ పథకాలు కేసీఆర్ కేసీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు.



ప్రచారం చేస్తున్న జోగు ప్రేమేందర్

ప్రజల నుంచి విశేష ఆదరణ..

బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆరో వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ మేనిఫెస్టో వివరించారు. కార్యక్రమంలో నాయకులు దాసరి రమేశ్, రంగినేని శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

మాలీల సమస్యలు పరిష్కరిస్తాం

ఆదిలాబాద్‌రూరల్: బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మాలీ కులస్తుల సమస్యలు పరిష్కరిస్తామని ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మాలీల ఆత్మీయ సమ్మేళనానికి హాజరై మాట్లాడారు. పార్లమెంట్‌లో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి మాలీలకు ఎస్టీ బిల్లుపాస్ అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. పూలే దంపతుల విగ్రహాలను స్థాపిస్తామని, నామినేటెడ్ పదవుల్లో మాలీలకు అవకాశం కల్పిస్తామన్నారు. మాలీ మహా సంఘం నాయకులు విజయ్ వాడగూరే, ధనుంజయ్, దారట్ల ఉత్తం, గజానన్ ప్రధాన్, ప్రధాన్ వామన్, సోనులే కిషన్, దారెట్ల జనార్దన్, శెండే విలాస్, రామ్ కిషన్ షిండే, మురళీధర్ నాగోషే, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగు రామన్న

రాష్ట్రంలో చీకటి పాలన సాగుతోంది

- బోథ్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సోయం బాపూరావు

బోథ్: రాష్ట్రంలో చీకటి పాలన కొనసాగుతోందని బోథ్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సోయం బాపూరావ్ అన్నారు. బుధవారం బుధవారం మండలంలోని బోథ్, వజ్జర్, సొనాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో తిరుగుతూ తనకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ధరణి పేరుతో భూములు దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. మండల కన్వీనర్ సుభాష్ సూర్య, రైల్వేబోర్డు సభ్యుడు జి.వి.రమణ, సోయం వెంకటేశ్, కట్ట భూమేశ్, వెంకటేశ్, సదానందం, రవీందర్ పాల్గొన్నారు.

బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి

బజార్‌హత్నూర్: బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని బోథ్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సోయం బాపూరావు అన్నారు. బుధవారం మండలంలోని కొలారి గ్రామంలో ఉపసర్పంచ్ మెండికే అవదూత్, పలువురు యువకులు బీజేపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు రమణ, బత్తిని సుధాకర్, నర్సింహులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్: బీజేపీతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రచారం చేశారు.



బోథ్: మాట్లాడుతున్న సోయం బాపూరావ్

ఇంటింటికీ వెళ్లి బీజేపీ మెనీఫెస్టోను ప్రజలకు వివరించారు. ఎంపీపీ భరత్, జిల్లా అధికార ప్రతినిధి కేంద్రే లక్ష్మణ్, జాడి సుభాష్, గజానంద్, చాటే సంభాజీ, ఆనంద్, శివ పాల్గొన్నారు.

బోథ్: సుస్థిర ప్రభుత్వం కోసం బీజేపీకి ఓటు వేయాలని వైస్ ఎంపీపీ లింబాజీ కోరారు. బుధవారం మండలంలోని నిగిని, కంటెగాం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టోని అంశాలను ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి తుకారం, అనిల్ అప్ప, తదితరులు పాల్గొన్నారు.

తాంసి: మండలంలోని పొన్నారి, హస్నాపూర్ గ్రామాల్లో బీజేపీ నాయకులు బుధవారం ప్రచారం చేశారు. సోయం బాపూరావును గెలిపించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, సుభాష్, మహేందర్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

ఇంద్రవెల్లి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పోటే శోభా అధ్యక్షతన నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. ఇటు ఎన్నికల ప్రచారం కారణంగా ప్రజాప్రతినిధులు ఎవరూ హాజరు కాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీపీ పోటే శోభాబాయి తెలిపారు. హాజరైన అధికారులు తిరిగి వెళ్లారు.

ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

గుడిహత్నూర్: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న పీజీటీ కెమిస్ట్రీ ఉపాధ్యాయ పోస్టుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. హావర్లీ బేసెడ్‌గా ఇంగ్లీషులో బోధించాల్సి ఉంటుందన్నారు. ఎంఎస్సీ కెమిస్ట్రీ, బీఎడ్ అర్హత గల వారు ఈనెల 25లోపు రఖాస్తులు చేసుకోవాలని, 28న నిర్వహించే డెమోకు హాజరు కావాలన్నారు.


కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సభ్యులు

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని బేల్లూరి అయ్యప్ప ఆలయంలో ఈనెల 26న ప్రారంభించనున్న ఆరట్టు మహోత్సవం కరపత్రాలను బుధవారం ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుంబోజి సూర్యకాంత్, దాముక రవీందర్‌లు మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహం పల్లకి సేవలో ఊరేగింపుగా యోగానంద సరస్వతిచే ఆరట్టు మహోత్సవ పూజ ప్రారంభించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక సభ్యులు తాటిపెల్లి శివప్రసాద్, ఆలయ తంత్రి సాయికృష్ణ దుబే, ఈర్ల సత్యానారాయణ, చంద గణేశ్, టింగం నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

లహుజీ సాల్వే జయంతి



నినాదాలు చేస్తున్న నాయకులు

ఉట్నూర్‌రూరల్: మండలంలోని హస్నాపూర్ గ్రామంలో లహుజీ సాల్వే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉపేందర్ లాహుజీ సాల్వే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో దాసరి రాంప్రసాద్, కిరణ్, పరుశురాం, సతీశ్, గవాలి ఆనంద్‌రావు, అశోక్, వసంత్, విఠల్, జావిద్, షాబుల్లా పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పోషకాహార మేళా



అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు సతీష్



పోషకాహారాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఇచ్చోడ: ఇచ్చోడలోని వివేకానంద హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన పోషకాహార మేళా ఆకట్టుకుంది. విద్యార్థులు వివిధ రకాల పోషకాహారాలను ప్రదర్శించారు. ఇచ్చోడ పీహెచ్‌సీ డాక్టర్ సాగర్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. ఏది తినాలి, ఏది తినకూడదో అన్న విషయం పట్ల విద్యార్థులకు పూర్తి అవగాహన ఉందన్నారు. బ్యాలెన్స్‌డ్ డైట్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఇదిలా ఉండగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉమారాణి ఆహార పద్ధతుల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిఖిని వర్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

బోథ్: మండలంలోని కనుగుట్ట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు చిలక సతీష్ విద్యార్థులకు వినూత్నంగా పాఠాలు బోధిస్తున్నాడు. బుధవారం పోషకాహారంపై అవగాహన కల్పించారు. విద్యార్థులే కేంద్రీకృతంగా పోషకాహారం ఉన్న పదార్థాల గురించి వివరించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ పోశెట్టి, ప్రధానోపాధ్యాయులు రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

కర్నాటక ఫలితాలే తెలంగాణలో రిపీట్

- ఎంఐఎం, బీఆర్ఎస్, బీజేపీ ఒకటే
- మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చౌహాన్

కైలాస్‌నగర్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటక ఫలితాలే రిపీట్ అవుతాయని మహారాష్ట్ర మాజీ సీఎం, రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకుడు అశోక్ చౌహాన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రజాసేవ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్ సర్కారు విఫలమైందని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలన్నీ ఒకటేనని మండిపడ్డారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో మహారాష్ట్ర మాజీ మంత్రి అనీస్ అహ్మద్, ఏఐసీసీ కార్యదర్శి అబ్బాస్, టీపీసీసీ కార్యదర్శి వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అశోక్‌చౌహాన్

‘స్వరాష్ట్రంలోనూ నిరుద్యోగులకు అన్యాయం’

ఎదులాపురం: స్వరాష్ట్రంలోనూ నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని నిరుద్యోగ జనచైతన్య బస్ యాత్ర కన్వీనర్ రియాజ్ అన్నారు. బుధవారం బస్ యాత్ర జిల్లా కేంద్రానికి చేరకోగా.. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి దశాబ్దం గడుతున్నా.. బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని మండిపడ్డారు. బిశ్వాల్ కమిటీ ప్రకారం రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, వాస్తవానికి 3 లక్షల వరకు ఉద్యోగ ఖాళీలు ఉంటాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 30 వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో బస్‌యాత్ర నాయకులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళులు

ఇంద్రవెల్లి: మండలంలోని అమరవీరుల స్తూపం వద్ద బుధవారం ఓయూ జేఏసీ కన్వీనర్ వెంకట్ రెడ్డి, నిరుద్యోగ యాత్ర సభ్యులు నివాళులర్పించారు. ఆదిలాబాద్ నుంచి ఖానాపూర్‌కు వెళ్తున్న సమయంలో మార్గమధ్యలో అమరవీరుల స్తూపం వద్ద ఆగి నివాళులర్పించారు. కార్యక్రమంలో నిరుద్యోగ యాత్ర కోఆర్డినేటర్ స్వామి, యాత్ర ఇన్‌చార్జి సురేశ్, 22 మంది సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బస్‌యాత్ర కన్వీనర్ రియాజ్

‘బీఆర్ఎస్‌కే రజక, నాయీబ్రాహ్మణుల మద్దతు’

ఎదులాపురం: రజక, నాయీబ్రాహ్మణుల మద్దతు బీఆర్ఎస్‌కేనని ఓయూ జేఏసీ రాష్ట్ర నాయకులు ఎల్చల దత్తాత్రేయ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో రజక, నాయీబ్రాహ్మణ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్‌తోనే రజక, నాయీబ్రాహ్మణుల అభివృద్ధి సాధ్యమన్నారు. రజక, నాయీబ్రాహ్మణులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, విద్యార్థుల విదేశీ విద్యకు రూ.20 లక్షల ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు అంజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్ని బీసీ కులాలను సమానంగా వారి అభివృద్ధికి సహకరిస్తున్నారు. కొండూరు భరత్, ఎల్మల్ వార్ రాంకుమార్, శాతల నరేందర్, ఏలూరి రాకేశ్, ఆదిముల హరీశ్, మైలారం శ్రీనివాస్, ఎడిపెల్లి సందీప్, రజక, యువకులు పాల్గొన్నారు.

బలహీనవర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌జాదవ్

బజార్‌హత్నూర్: బడుగుబలహీన వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయమని బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ మాజీ ఎంపీ గొడం నగేశ్‌తో కలిసి మండలంలోని పిప్రి, వర్తమన్నూర్ గ్రామాల్లో బోథ్ ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, ఎంపీపీ ప్రీతంరెడ్డి, నానం రమణ, సర్పంచులు కవిత రఘున్ రెడ్డి, కుర్మే నారమ్మ లక్షణ్, విద్యాసాగరా, జ్ఞానేశ్వర్, మురళీమోహన్, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోక జీవన్‌రెడ్డి కోరారు. మండలంలోని రుయ్యాడి గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు.



ప్రచారం చేస్తున్న అనిల్‌జాదవ్, గొడం నగేశ్

గుడిహత్నూర్: మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ అమలు చేస్తున్న పథకాల గురించి మాజీ ఏఎంసీ చైర్మన్ తిరుమల్‌గౌడ్ వివరించారు. సర్పంచ్ జాదవ్ సునీత, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆడే శీల, సంజీవ్ ముండే, సర్పె సోంబాయి, రమేశ్ జాదవ్, గజానంద్, జమీల్ పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఓరగంటి పెంటన్న ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యమన్నారు.

బోథ్: సొనాలలో ఎంపీపీ తుల శ్రీనివాస్, మండల కేంద్రంలో జెడ్పీటీసీ సంధ్యారాణి, సర్పంచ్ సురేందర్, పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్, న్యూకాలనీలో ఆత్మ చైర్మన్ మల్లెపూల సుభాష్‌ల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల్లో ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

- ఖానాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్‌నాయక్

జన్నారం: ప్రజల్లో ఉంటూ ఖానాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని ఖానాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి భుక్య జాన్సన్‌నాయక్ అన్నారు. బుధవారం జన్నారం మండలంలోని ఇందన్‌పల్లి, మొర్రి గూడ, టీజీపల్లి, కొత్తూరుపల్లి, చర్లపల్లి, కిష్టాపూర్, దేవునిగూడ, కామన్‌పల్లి, కవ్వాల్, కొత్తపేట, హాస్టల్‌తండా, బంగారుతండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ సరోజన, జెడ్పీటీసీ చంద్రశేఖర్, రాజ రాంరెడ్డి, జనార్దన్, మున్వర్ అలీఖాన్, ఫజల్‌ఖాన్, మల్లేశ్ పాల్గొన్నారు.

ఖానాపూర్: విద్యావంతుడైన భుక్య జాన్సన్‌నాయక్‌ను ప్రజలు ఖానాపూర్ ఎమ్మెల్యేగా గెలిపించాలని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ అన్నారు. బుధవారం పట్టణంలోని జాన్సన్ నాయక్ క్యాంపు కార్యాలయంలో ఎన్నారైలతో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విజన్ ఉన్న జాన్సన్‌నాయక్ గెలిస్తేని నియోజకవర్గం రూపురేఖలు మారుస్తాడన్నారు. ఎన్నారైలు షేక్ అహ్మద్, అశోక్‌గౌడ్, రత్నాకర్, రాకేశ్, దొనికెని నర్సయ్య, సతీశ్, మధు, రాజ్‌కుమార్, మారుతి, తేజ, ప్రవీణ్, సుభాశ్ పాల్గొన్నారు.



జన్నారం: ప్రచారం చేస్తున్న జాన్సన్‌నాయక్

ఖానాపూర్: ఖానాపూర్ ఎమ్మెల్యేగా జాన్సన్‌నాయక్‌ను గెలిపించాలని బుధవారం పట్టణంలోని రెండో వార్డులో, షాపింగ్‌మాళ్లకు వెళ్లి బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని మిలింద్‌నగర్, బుద్ధనగర్, భీంనగర్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, షేక్ సుఫీయన్, కోవ రాజేశ్వర్, కనక హనుమంత్‌రావ్, జాదవ్ లఖన్, ఆరెల్లి రాందాస్, విజయ్‌కుమార్, జాదవ్ ప్రకాష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు భరోసా

- ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డి

బేల: కాంగ్రెస్‌తోనే పేదలకు భరోసా లభిస్తుందని, అధికారంలో వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని భవానీగూడ(ఇ), ఎకోరి, పోహర్, మశాల(బి), మశాల(కె), హేటి, తెలంగ్‌రావుగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని వారసంతలో ప్రచారం నిర్వహించి, జాతీయ రహదారి మార్గంలో రోడ్‌షో నిర్వహించారు. బీఆర్ఎస్ అవినీతి పాలనకు ముగింపు పలకాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, మండల అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్, గుండవార్ సంజయ్, సామ రూపేష్‌రెడ్డి, వాంఖడే వామన్, నగేశ్‌రెడ్డి, దేవ్‌తాళే విఠల్, గావుండే ఘణేశ్యాం, వాంఖడే రూప్‌రావు, చంద్రకాంత్ పాల్గొన్నారు.

కైలాస్‌నగర్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి కంది సాయి మౌనా రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రచారం చేశారు. నాయకులు బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ముడుపు నళినిరెడ్డి, లత, స్వప్న, నీలిమ, సుస్మిత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కంది శ్రీనివాస్‌రెడ్డి

‘రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే’

తాంసి/బోథ్: రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని బోథ్ కాంగ్రెస్ అభ్యర్థి ఆడే గజేందర్ అన్నారు. బుధవారం భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి, నిపాని, భీంపూర్, ధనోర, అర్లి(టి), వడూర్, గోముత్రి, అంతర్గాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తలమడుగు జెడ్పీటీసీ గణేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అశోక్, రాజేశ్వర్, రమేశ్, సుగుణాకర్ రెడ్డి, మనీష్, సుదర్శన్ పాల్గొన్నారు. బోథ్ మండలంలోని నాగాపూర్, బిర్లాగొంది గ్రామాల్లో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి ప్రచారం చేశారు. సోనాలలో కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్, రమేశ్ బత్తుల, అరుణ, అనితబాయి, రాధ, పోతన్న ప్రచారం చేశారు.



పూజలు చేస్తున్న ఆడే గజేందర్